01ATP23FF_01ATP23FF.qxd 23-10-2022 PM 10:45 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 24 అక్టోబర్ 2022 | పేజీలు : 04


# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే దీపావళి

### -జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి



మంత్రి గుమ్మనూరు జయరాం

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పర్వదినం నిలుస్తుందని, ప్రతి ఇంటి ఆనంద దివ్వెలు వెలగాలని ఆకాంక్షిస్తూ శ్రీసత్యసాయి జిల్లా ప్రజలకు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, ఉపాధి శాఖా మంత్రి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. ఆదివారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేస్తూ, జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయాలకు ప్రతి రూపం దీపావళి అని పేర్కొన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావళి, ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్యచరితావళి ఈ దీపావళిగా ఆయన అభివర్ణించారు. ముఖ్యంగా ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్‌కు విజయాల వరుస కావాలని, ప్రజలందరికీ సకల శుభాకాలు, శాంతి సౌభాగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని, ప్రతి ఇంటి ఆనందు కాంతులు వెదజల్లి, అజ్ఞానంధకారాలు తొలగి విజ్ఞానపు వెలుగులు, ఆనందపు దివ్వెలు వెలగాలని ఆయ ఆకాంక్షించారు.

## మంచి చేశాము కాబట్టే

# ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్నాం

### - టీడీపీ పెయిడ్ ఆర్టిస్టుల కుట్రలు, కుతంత్రాలు బయట పడ్డాయి

### - వైసీపీ పాలనలో బాధపడుతున్న ప్రతిపక్ష పార్టీలు మాత్రమే - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేశాము కాబట్టే నేడు ధైర్యంగా ప్రతి గడప వద్దకు వెళ్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని 22, 28 డివిజన్ల పరిధిలో స్థానిక కార్పొరేటర్లు లీలావతి, జయమ్మలతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అమలు అవుతూ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. వృద్దులు, మహిళలు, పిల్లలు అన్న తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరికీ అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఏ ఇంటి వద్దకు వెళ్లినా సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలప్రజలు సంతోషంగా ఉన్నారని సంతోషంగా లేని వారు ఎవరైనా ఉన్నారంటే వారు ప్రతిపక్ష పార్టీల నేతలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. ప్రజలకు మేలు చేస్తుంటే తమ ఉనికి కోల్పోతామని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నేతలు కుట్రలు, కుతంత్రాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. అమరావతి రైతుల పేరిట టీడీపీ చేస్తున్న కుట్రలే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అమరావతి రైతుల పేరిట పెయిడ్ ఆర్టిస్టులతో ఉద్యమాన్ని నడుపుతూ చేపడుతున్న పాదయాత్రలో హైకోర్టు ఆదేశాల మేరకు ఐడెంటి కార్డులు పోలీసులు అడిగితే అర్థాంతరంగా తమ యాత్రను ఆపివేశారన్నారు. దీనిని బట్టి చూస్తేనే వారి యాత్రలో ఎంత మంది నిజాయితీ రైతులు ఉన్నారో.. ఎంత మంది పెయిడ్ ఆర్టిస్టులు ఉన్నారో అర్థం అవుతోందన్నారు. ప్రతిపక్షాల కుట్రలు రోజుకొకటి తెరపైకి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే ధైర్యం లేక అన్ని పార్టీలు ఏకం కావాలని పిలుపునిస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా మద్దతుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డితోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.



వృద్దురాలితో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనంత

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**పుట్టపర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా చీకటిని ప్రాలద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఇంట ఆనందాల సిరులను కురిపించాలని నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లి ప్రతి ఇంటి ఆనంద దీపాలు వెలగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, అటవీ, విద్యుత్, పర్యవరణ, శాస్త్ర సాంకేతిక భూగర్భ గనుల శాఖ మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర స్త్రీ, శిశు, వికలాంగుల, వయోవృద్దుల శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిలు తదితరులు దీపావళిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో దీపావళి పండుగ జరుపుకోవాలన్నారు. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపా శలి పండుగను జరుపుకుంటామని, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకైన దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.

## టీడీపీ ఆశావహుల్లో

# టెన్షన్.. టెన్షన్...

### - అభ్యర్థుల వడపోతలో టీడీపీ అధినేత చంద్రబాబు

### - 6 నుంచి 8 మంది ఇన్‌చార్జ్‌లకు టికెట్టు గల్లంతు - సర్వేల్లో విజేతలకే టికెట్లు



**అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త బ్యూరో**

**ఉమ్మడి అనంతపురం జిల్లాలో అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయాలని ఉత్సాహం చూపే అభ్యర్థుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఎవరికి టికెట్లు దక్కుతాయన్నది ఆందోళనకు గురవుతున్నారు. తమకే టికెట్టు దక్కుతుందని కొంత మంది నాయకులు బహిరంగంగా చెబుతున్నప్పటికీ లోలోపల భయాందోళనలు నెలకొంది.**

దీనికి కారణం ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆరు నుంచి 8 మంది నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్లు గల్లంతు అవుతాయని పార్టీలో చర్చ బలంగా జరుగుతోంది. ఎలాంటి మొహమాటాలకు పోకుండా వివిధ సర్వేల్లో ఎక్కువ సార్లు పేరు వచ్చిన అభ్యర్థికే టికెట్టు ఇవ్వాలన్న ఆలోచనలో టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఉన్నారు. ఆ దిశలో వరుస ర్వేలు నిర్వహిస్తూ అభ్యర్థుల ఎంపికలో భాగంగా కీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియవచ్చింది. రాబోయే ఆరు నెలల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో 100 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలనే యోచనలో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొంత మంది నాయకులకు ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధం కావాలని, ఇప్పటి నుంచే ప్రచారం ముమ్మరం చేసుకోవాలని మౌకిక ఆదేశాలు కూడా చంద్రబాబు నాయుడు ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇప్పటికే అందిన సర్వేల ద్వారా ఎక్కువ నెగిటివ్‌పాయింట్లు వచ్చిన సీనియర్ నేతలకు ఈ ఎన్నికల్లో మీకు టికెట్టు ఇవ్వం.. తమ ప్రభుత్వం వస్తే ఎమ్మెల్సీ ఇస్తామంటూ టీడీపీ అధినేత చంద్రబాబు సర్దిచెబుతున్నట్లు తెలియవచ్చింది. అందులో భాగంగా మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరనాయుడుకు ఈ దఫ టికెట్టు ఇవ్వమని, మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంచి పదవి ఇస్తామని టీడీపీ అధినేత చెప్పినట్లు తెలిసింది. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరనాయుడుకే టికెట్టు ఇవ్వమని చెబుతున్నారంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో బడా నాయకుల్ని పక్కన పెట్టాలని గ్యారెంటీ ఏమిటని టీడీపీ వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆరు నుంచి 8 మంది నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు టికెట్టు గల్లంతయ్యే అవకాశం ఉన్నందున ఆ స్థానాలు ఏవైె ఉంటాయని చర్చ బలంగా నడుస్తోంది. హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు, ఉరవకొండ సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు మళ్లీ టికెట్లు దక్కే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. తాడిపత్రిలో జెసి బ్రదర్స్‌కు, రాప్తాడులో పరిటాల సునీత, శ్రీరామ్‌లకు, పుట్టపర్తిలో పల్లె రఘునాథరెడ్డి, లేదా సింధూరకు టికెట్లు దక్కే అవకాశం కనిపిస్తోంది. రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులు, పెనుకొండలో బికె.పార్థసారధి లేదా సవితమ్మకు టికెట్టు దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇదే సమయంలో కాలవ శ్రీనివాసులు, బికె.పార్థసారధిలను లోక్ సభ స్థానాలకు బరిలో దింపితే అసెంబ్లీ అభ్యర్థులు మారే అవకాశం ఉంది. కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధిలు ఇద్దరూ మళ్లీ అసెంబ్లీకే పోటీ చేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వీరిద్దరికి ఏ టికెట్టు ఇస్తారన్నది చర్చనీయాంశంగా ఉంది. తాడిపత్రి నుంచి మాజీ మంత్రి జెసి దివాకర్‌రెడ్డి లేదా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి బరిలో దిగే అవకాశం కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో తండ్రులనే బరిలో దిగాలని కుమారులు చెప్పినట్లు జెసి వర్గీయుల్లో చర్చ నడుస్తోంది. జెసి కుటుంబం నిర్ణయాన్ని బట్టి అక్కడ టికెట్లు ఖరారయ్యే అవకాశం ఉంది. గుంతకల్లు స్థానం నుంచి జితేంద్రగౌడ్, వెంకట శివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టికెట్లు ఆశిస్తున్నారు. కళ్యాణదుర్గం స్థానం నుంచి ఉమా మహేశ్వరనాయుడు, హనుమంతరాయ చౌదరి టికెట్లు ఆశిస్తున్నారు. పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి కూడా ఈ స్థానం నుంచి టికెట్టు ఆశిస్తున్నారు. ధర్మవరం నుంచి పరిటాల శ్రీరామ్ బరిలో దిగాలని ఉవ్విళ్లూరుతున్నారు. అయితే చివరి నిమిషంలో బిజెపిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ టీడీపీలోకి



వచ్చి మళ్లీ

ధర్మవరం నుంచి పోటీ చేసే అవకాశం లేక పోలేదని పరిశీలకులు భావిస్తున్నారు. కదిరి నుంచి కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే చాంద్‌బాషా పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. శింగనమల నుంచి ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ తదితరుల పేర్లు వినిపిస్తున్నప్పటికీ ఈ స్థానం నుంచి కొత్త వ్యక్తులు బరిలో దిగే అవకాశం ఉందని టీడీపలో చర్చ జరుగుతోంది. జాతీయ పార్టీలో ఉన్న మాజీ మంత్రి టీడీపీలోకి వచ్చి శింగనమల స్థానం నుంచి పోటీ చేసే అవకాశాలు ఉన్నాయని, చివరి నిమిషంలో ఏమైనా జరగవచ్చని టీడీపీలో చర్చ సాగుతోంది. అనంతపురం అర్బన్ నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, జెసి పవన్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నప్పటికీ ప్రభాకర్ చౌదరి పేరే బలంగా వినిపిస్తోంది. జెసి పవన్‌రెడ్డి ఇటీవల కాలంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న నేపథ్యంలో ప్రభాకర్ చౌదరి పేరు బలంగా వినిపిస్తోంది. మడకశిర స్థానానికి మాజీ ఎమ్మెల్యే ఈరన్నతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, రాధమ్మ, సుబ్బరాయుడు, మంజునాథ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఈ స్థానానికి ఒక రిటైర్డ్ ఐఎఎస్ ఆఫీసర్‌ను బరిలో దింపాలని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రతిపాదిస్తుండగా మడకశిరకు చెందిన టీడీపీ నేత గుండుమల తిప్పేస్వామి వ్యతిరేకిస్తు స్థానికులకే ఇవ్వాలని టీడీపీ అధినేతకు అభ్యర్థించినట్లు సమాచారం. ఈ విధంగా వచ్చే ఎన్నికలకు ఏప స్థానానికి ఎవరిని బరిలో దింపబోతున్నారన్నది ఆ పార్టీలో జోరుగా చర్చ సాగుతోంది.






## హంద్రీనీవా కింద సాగులో వున్న

# పంటల పరిస్థితి ప్రశ్నార్థకమేనా..?!

### - ఈనెల 21న అర్ధాంతరంగా కాలువకు నీటి విడుదల నిలిపివేత - ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల్లో 50వేల ఎకరాల్లో పంటలు

### - నీరివ్వకుంటే వందల కోట్ల పెట్టుబడులు, వేల కోట్ల దిగుబడులకు నష్టం - మరో పోరాటానికి సిద్ధమవుతున్న కాలువ కింద పంటలు పెట్టుకున్న రైతులు



రాగులపాడు పంప్‌హౌస్‌వద్ద నీటి ఎత్తిపోతలు నిలపివేసిన దృశ్యం



చిన్నముష్టూరువద్ద హంద్రీనీవా కాలువలో అడుగంటిన నీరు

**ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త**

హంద్రీనీవా కాలువ కింద సాగులోవున్న మిరప, వరి, ప్రత్తి, వేరుశెనగ, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న తదితరుల పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈనెల 21న హంద్రీనీవాకు నీటి విడుదలను పూర్తిగా నిలిపివేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. రైతులు వర్షాల అనంతరం ఇప్పుడిప్పుడే అంతర్ సేద్యం చేసుకొని ఎరువులు వేసుకున్న సమయంలో పంటలకు కచ్చితంగా నీరు పెట్టుకోవాల్సి ఉండగా ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా నీటిని నిలిపివేయడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారంలో కూడా ఇలాగే శ్రీశైలం జలాశయంలో నీరు అడుగంటిపోయిందని అర్ధాంతరంగా నీటిని నిలిపివేయడంతో నాడు కోట్ల రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందని ఇప్పుడు జలాశయంలో పుష్కలంగా నీరున్నా నీటిని నిలిపివేయడంతో మరోమారు నష్టపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు వాపోతున్నారు. పంటలను కాపాడుకోవడానికి మరొకమారు పోరాటం చేయక తప్పదని స్పష్టం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే...

హంద్రీనీవా కాలువకు జూలై 20న క్రిష్ణా జలాలను విడుదల చేయగా భారీ వర్షాలు కురిసి హం ద్రీనీవా కాలువ పొడవునా జలాశయాలన్నీ నిండు కుండలను తలపిస్తున్నాయన్న కారణంగా ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ఈనెల 21న శ్రీ శైలం జలాశయం నుండి కాలువకు నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. ఉన్నఫలంగా నీటిని నిలిపివేయడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కాలువ పొడవునా ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గాల పరిధిలో దాదాపు 50వేల ఎకరాల్లో మిరప, వరి ప్రత్తి, పొద్దు తిరుగుడు, మొక్కజొన్న తదితర పంటలు సాగులో ఉండగా మిరప, ప్రత్తి పంటలు రెండున్న నెలల పంట, వేరుశెనగ 3 నెలల పంట ఉంది. ఇటీవల భారీ వర్షాల అనంతరం ప్రధానంగా మిరపలో రైతులు సేద్యం చేసుకొని ఎరువులు చల్లుకోగా ఇప్పుడు పంటకు నీరు పెట్టడం అవరమని చెబుతున్నారు. మరికొందరు భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను తొలగించుకొని కొత్త పంటలు పెట్టుకోవడానికి సిద్ధమవుతున్న తరుణంలో ఇలా నీటిని నిలిపివేయడం దారుణమని వాపోతున్నారు. 3 రోజుల క్రితం నీటిని నిలిపివేసిన అధికారులు మళ్లీ నీరు ఎప్పుడు ఇచ్చేది స్పష్టమైన ప్రకటన కూడా చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా మిరప పంటపై రైతులు ఎకరాకు 60 నుండి లక్ష రూపాయల మే పెట్టుబడి పెట్టగా 20వేల ఎకరాలకుపైగా స్టాండింగ్ క్రాప్ ఉండటంతో ఈసారి పంట చేతికందకుంటే కోలుకోలేని దెబ్బపడుతుందని అప్పులపాలవుతామని చెబుతున్నారు.



కాలువ కింద సాగులో వున్న మిరప పంట

**నీటి కోసం ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు :**

హంద్రీనీవా నీటి కోసం ప్రధానంగా ఉరవకొండ నియోజకవర్గానికి చెందిన రైతులు మరోమారు ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. శ్రీశైలం జలాశయంలో పుష్కలంగా నీరుండి నిండు కుండను తలపిస్తుండగా కాలువకు నీటిని నిలిపివేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా ఇలాగే పంట చేతికందే సమయంలో నీటిని బంద్ చేయడంతో నాడు నెలరోజులపాటు ఆందోళనలు చేయాల్సి వచ్చిందని అయినా నీటి విడుదల జరుగకపోవడంతో పెట్టుబడులతోపాటు దిగుబడులను కోల్పోవాల్సి వచ్చిందని ఇప్పుడు మరొకమారు ఆ పరిస్థితి పునరావృతమవుతోందన్నారు. ప్రభుత్వ పెద్దలు, హంద్రీనీవా అధికారులు నీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.




## మాజీ డీలర్ జీలాన్ బాషా కుమార్తె వివాహరిసెప్షన్‌కు హాజరైన ఉన్నం


వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఉన్నం, యువనాయకుడు మారుతి చౌదరి

కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం గరీబ్ నగర్ కాలనీకి చెందిన మాజీ డీలర్ జీలాన్ భాషా ఆహ్వానం మేరకు శ్రీనివాస కళ్యాణమండపంలో జరిగిన ఆయన కుమార్తె అంజూమ్ వెడ్స్ ముజీబ్‌ల వివాహ రిసెప్షన్‌కు మాజీ శాసనసభ్యులు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రెహమాన్, మాజీ వైస్ ఎంపిపి గోళ్ల వెంకటేషులు, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, మాజీ డీలర్ గడ్డం రామాంజినేయులు షామీర్, పాలబండ్ల రామన్న, యర్రంపల్లి సత్తి, గోళ్ల రాము, నూరుల్లా, మాజీ కోఆప్షన్ మెంబర్ అన్వర్ బాషా, ఇబ్రహీం, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ యూనివర్సిటీకు పేరు మార్పు తగదు

### - కళ్యాణదుర్గంలో మూడవ రోజు దీక్షలు




నిరాహార దీక్షలోని పలు దృశ్యాలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 ప్రభాతవార్త : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకు మార్చిన పేరును వెనక్కు తీసుకుని ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలని ఆదివారం కళ్యాణదుర్గం నియోజకవర్గ తేదేపా నాయకులు ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర నాయుడు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో మూడో రోజు కళ్యాణదుర్గంలో పెద్ద ఎత్తున రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర్‌నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రుల ఆరాధయ దైవం దేశంలోని మచ్చలేని నాయకుడు ఎన్టీరామారావు అని, హెల్త్ యూనివర్సిటీకు ఆయన పేరు తీయడం సిగ్గు చేటని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. హెల్త్ యూనివర్సిటీకు ఎన్టీఆర్ పేరు మార్పు పట్ల గతంలో దీక్షలు చేపట్టడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకుని కేసులు బనాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర అత్యున్నత న్యాస్థానం అనుమతితో తిరిగి దీక్షలు ప్రారంభించారు. స్థానిక పాత కూరగాయల మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న శిభిరంలో మూడవ రోజు 30 మందికిపైగా తేదేపా నేతలు రిలే నిరాహార దీక్షలో పాల్గొని మూడు రోజుల నుంచి వేలాదిగా పార్టీ అభిమానులు అన్ని మండలాలు, మున్సిపాలిటీ నుంచి వచ్చి ఉమామహేశ్వరనాయుడుకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ.. దేశంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు గాంచిన ఎన్టీఆర్ పేరుపై కొనసాగుతున్న యూనివర్సిటీకు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరు మార్చడం తగదని అవసరమైతే మరో యూనివర్సిటీ నెలకొల్పి అందుకు వారి పేరు పెట్టుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వేదావతి నదిలో ప్రభుత్వ ఉద్యోగి గల్లంతు


సురేష్‌బాబు (ఫైల్‌ఫోటో)

బొమ్మనహాళ్, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ సురేష్‌బాబు (44) ఆదివారం ఉదయం కల్లుదేవనహళ్లి గ్రామానికి వెళ్లడానికి వేదావతి నదిని దాటుతుండగా ప్రమాద వశాత్తు కాలు జారి నీళ్లల్లో కొట్టుకుపోయారని స్థానికులు తెలిపారు. ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు పరిచయస్తులు ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోయిందన్నారు. కుటుంబ సభ్యులు శోకసంద్రంలోమునిగిపోయారని, మృతుడికి భార్య కృష్ణకుమారి , ఇద్దరు కుమారులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయమై ఎస్సై శివని వివరణ కోరగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలో బిజెపి కార్యాలయంలో పశ్చిమ రాయల సీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనంతపురం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీఎన్ఎస్ లలిత్‌కుమార్, అనంతపురం పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బంగారు మల్లారెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నమోదు కార్యక్రమాన్ని చేయాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క బూత్ కమిటీ అధ్యక్షుడు వారి బూతులలో ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్‌ని గుర్తించి ఎలక్ట్రోల్‌మెంట్ చేయవలసిందిగా సూచించారు. అనంతరం స్థానిక పార్టీ క ఆర్యాలయంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, శెట్టూరు మండల ములకలేడు గ్రామానికి చెందిన లక్ష్మణమూర్తికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఇన్‌చార్జ్ ముప్పూరి దేవరాజ్, పట్టణ అధ్యక్షులు కె.రామకృష్ణ, కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలబండ్ల ఆంజినేయులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వై.నరసింహమూర్తి యాదవ్, ఆదినారాయణ, సీనియర్ నాయకులు పాణ్యం రంగనాథ్‌శర్మ, చెక్కా సుబ్రహ్మణ్యం కంబదూరు మండల అధ్యక్షులు చక్రవర్తి, శెట్టూరు మండల అధ్యక్షులు ఇవి.స్వామి కళ్యాణదుర్గం రూరల్, మండల అధ్యక్షులు బి.హనుమంతరాయుడు, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, పట్టణ ఉపాధ్యక్షులు సత్యప్రకాష్, బాలాజీ ఏబివిపి విద్యార్థినాయకుడు లోకేష్, గణేష్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పైకప్పు పెచ్చులు ఊడి ముగ్గురికి తీవ్రగాయాలు

గుత్తి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని 22వవార్డు పాత సిపిఐ కాలనీలో శనివారం అర్ధరాత్రి ఇంటి పైకప్పు పెచ్చులు ఊడిపడడంతో ఒకే కుటుంబంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. యోగిచంద్ర, అతని భార్య బాలమ్మ, కుమారుడు మారెన్నలు నిద్రిస్తుండగా బలహీనంగా వున్న ఇంటిపైకప్పు పెచ్చులు ఊడి వారి తలలపై పడ్డాయి. తీవ్ర రక్తగాయాలపాలైన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిని వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, ఆ వార్డు కౌన్సిలర్ సులోచన, వైకాపా బూత్ కన్వీనర్ రంగస్వామిలు పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా వుంటుదని ఇంటి మరమ్మతులకు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.


బాధితులను పరామర్శిస్తున్న దృశ్యం

## ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు


ఓటరు నమోదు నిర్వహిస్తున్న అధికారులు

వరిగి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : ఎంఎల్‌సి ఎన్నికల సందర్భంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటు నమోదు కొరకు స్థానిక తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల వద్ద ఓటరు నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు నమోదు చేపట్టారు.

## గొల్లాపురంలో వైద్యశిబిరం


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అనురాధ

హిందూపురం టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త హిందూపురం రూరల్ గొల్లాపురంలో ఆదివారం జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయుర్వేద వైద్యురాలు అనురాధ ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా యోగా శిక్షకులు ప్రజలకు యోగాసనాలు నేర్పారు. వృద్ధాప్యంలో వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు దేవరాజు, సోమశేఖర్, హారిక, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సి ఎన్నికల ఓటరు నమోదుకు 6 దరఖాస్తులు


ఓటరు నమోదు చేసుకుంటున్న పట్టభద్రులు

లేపాక్షి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల ఓటరు నమోదు కోసం 6 దరఖాస్తులు అందించినట్లు తహశీల్దార్ బాబు తెలిపారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించారు. పట్టభద్రుల నుండి 5 దరఖాస్తులు, ఉపాధ్యాయుల నుండి ఒక దరఖాస్తు అందినట్లు ఆయన తెలిపారు. తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## అనాథాశ్రమంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : పట్టణంలోని కొత్తూరులో వున్న స్వీట్ సేవియర్ మెమో రియల్ చారిటబుల్ ట్రస్ట్ అనాథాశ్రమంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటైర్డ్ టీచర్ సోమయ్య ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని వారి కుటుంబసభ్యులు ఆశ్రమంలోని వృద్ధులు, చిన్నారులు దాదాపు 80 మందికి భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితి కన్వీనర్ విజయభాస్కర్‌చౌదరి, లక్ష్మి, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వైసిపి యువనాయకుడు నవీన్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ ముఖ్యనాయకుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాణసంచా పేల్చి వైఎస్ఆర్ విగ్రహం ఎదుట ఆ పార్టీ యువజన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు మద్దిపి లక్ష్మినారాయణ, నరసింహులు, ఎంపిటిసి కవిత భర్త హరీష్, శేఖర్, కిషోర్, పాల్గొన్నారు.

## మామిడిమాకులపల్లిలో వాల్మీకి జయంతి వేడుకలు


జ్యోతులు మోస్తున్న వాల్మీకులు

లేపాక్షి, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండలంలోని మామిడిమాకులపల్లి గ్రామంలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి మహిళలు జ్యోతులను మోశారు. బిసి కాలనీ నుండి రచ్చకట్ట వరకు ఊరేగింపు చేసి స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకుడు అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ వాల్మీకి సోదరులు ఐకమత్యంగా వుండి మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలన్నారు. వాల్మీకి సోదరులు తమ పిల్లలను బాగా చదివించాలని, అప్పుడే సామాజికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతామన్నారు. అదేవిధంగా లేపాక్షిలోని బిసి కాలనీలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం వాల్మీకి విగ్రహాన్ని బిసి కాలనీ నుండి నంది విగ్రహం వరకు ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం స్థానిక నాయకులు లక్ష్మయ్య, రాజేష్, రంగప్ప, అంజి, ఆదినారాయణ, లక్ష్మినారాయణ, గంగాధరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభపరిణామం

### -జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సోనియా శీనా


డీసీసీ కార్యదర్శి సోనియా శీనా

ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

దశాబ్దాల రాజకీయ అనుభవం కల్గి పరిణితి చెందిన నాయకుడిగా పేరున్న దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి విధేయుడైన దళితనేత మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం శుభ పరిణామమని డీసీసీ కార్యదర్శి సోనియా శీనా హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. దేశ రాజకీయాల్లో ఎంతో చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీకు పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. గతంలో కేంద్రంలో మంత్రిగా, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా పనిచేసిన అనుభవం కల్గిన ఆయన అనేక పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర, మల్లికార్జున ఖర్గే అనుభవం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత ఊతమిస్తుందన్నారు. కేంద్రంలోని మతతత్వ బీజేపీను గద్దెదించడమే లక్ష్యంగా పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజనాథ్ నేతృత్వంలో పనిచేయడం జరుగుతుందన్నారు.

## పీఏబీఆర్ నుండి 2,098 క్యూసెక్కుల నీరు విడుదల

### -పేరూరు నుండి భారీగా తగ్గిన ఇన్‌ఫ్లో


పీఏబీఆర్ నుండి 2 స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువకు వెళుతున్న నీరు దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

పెన్నహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్) నుండి అధికారులు ఆదివారం 2 స్పిల్‌వే గేట్ల ద్వారా 2,098 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఎగువనున్న పేరూరు డ్యాం నుండి 5,000 క్యూసెక్కుల నీరు డ్యాంకు వస్తోందని డ్యాం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సి.గురయ్య, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బి.లక్ష్మిదేవి, హెచ్.గంగమ్మ, కె.ఫాతీమ తెలిపారు. ప్రస్తుతం డ్యాంలో 5.13 టీఎంసీల నీరు నిలువ ఉండగా డ్యాం నుండి మొత్తం అవుట్ ఫ్లో 3,600 క్యూసెక్కులు ఉందన్నారు. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 800 క్యూసెక్కులు, తాగునీటికి 55 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 632 క్యూసెక్కుల నీరు వెళుతోందని వారు వివరించారు.

## సీపీఐ నాయకుడు శివన్నను పరామర్శించిన ఎంఆర్‌పీఎస్ నాయకులు

### -పూర్తిగా కోలుకొని ఉద్యమాల్లో పాల్గొనాలని ఆకాంక్ష


సీపీఐ సీనియర్ నాయకుడు శివన్నను పరామర్శిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

ఉరవకొండ తాలుకా సీపీఐ సీనియర్ నాయకుడు ఎస్.శివన్నను ఆదివారం ఎంఆర్‌పీఎస్ నాయకులు పరామర్శించారు. శివన్న మధుమేహ వ్యాధితో బాధపడుతూ కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని బెంగళూరు ఆసుపత్రి నుండి ఇటీవలే డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన క్రమంలో ఆయన్ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై పోరాటాల్లో ఆయన చురుగ్గా పాల్గొనాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయకులు యం.రాజు, కౌకుంట్ల రవి, సురేష్, గంగాధర్, చెన్నప్ప తదితరులు ఉన్నారు.

## కార్మికులకు సేవ చేసుకోవడం నాకు ఆనందాన్ని ఇస్తుంది

### - సామకోటి ఆదినారాయణ


కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న సామకోటి ఆదినారాయణ

బుక్కపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త

భగవాన్ సత్యసాయి బాబా వారి ఆశీస్సులతో తన వంతుగా కార్మికులకు సేవ చేసుకోవడం తనకు చాలా ఆనందాన్ని ఇస్తుందని శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలియజేశారు. ఆదివారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బుక్కపట్నం మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన దాదాపు 25 మంది పంచాయతీ కార్మికులకు స్థానిక ఈశ్వర్ సప్లైయర్స్ వద్ద నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, మొన్న జరిగిన విజయదశమి పర్వదినంకు పుట్టపర్తిలోని మున్సిపల్‌కార్మికులు, డ్రైనేజీ కార్మికులు, వాటర్ సప్లయర్స్ కార్మికులకు దాదాపు 130 మందికిపైగా నూతన వస్త్రాలు అందించడం జరిగిందన్నారు. అలాగే పుట్టపర్తి సాయినగర్ కాలనీ నీట మునిగినప్పుడు పది రోజులపాటు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అలాగే పాదయాత్ర చేపట్టబోతున్న నారా లోకేష్ బాబుకు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు భగవాన్ సత్యసాయి బాబా ఆశీసుసలు, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎళ్ళవేళలా ఉండాలని వారికి మంచి ఆరోగ్యం ప్రసాదించి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బాలు, బుక్కపట్నం రైతు సంఘం కార్యదర్శి సామకోటి ఈశ్వరయ్య, తెలుగుయువత నాయకులు బుల్లెసుధీర్, కుమార్, మాజీ పంచాయతీ ఉప సర్పంచ్‌నారాయణ స్వామి, సురేంద్ర, శ్రీరాములు, రంగా, చంద్ర, కేశవ, వంశీకృష్ణ, ప్రసాద్, నారాయణస్వామి, రెడ్డికేసి తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ వ్యర్థాల తొలగింపు


సిమెంట్ వ్యర్థాలను తొలగిస్తున్న తెదేపా నాయకులు సామకోటిఆదినారాయణ దృశ్యం


వ్యర్థాలు తొలగించిన అనంతరం కల్యాణమండపం దృశ్యం

వార్త ప్రభావం

బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీసత్యసాయి కల్యాణ మండపం ఎదుట వదిలి వేసిన సిమెంట్ వ్యర్థాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఈ నెల 20వ తేదిన వార్త దిన పత్రిక నందు "వ్యర్థాలను తొలగించండయ్యా..." అన్న శీర్షికన ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు సామకోటి ఆదినారాయణ తన సొంత ఖర్చులతో వాటిని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, వైకాపా ప్రభుత్వానికి ప్రజలకు మంచి చేయడంపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. పత్రికలలో కథనాలు వచ్చినా స్పందించే గుణం లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమౌతున్నారని విమర్శించారు.

## సత్యసాయి సన్నిధిలో సంగీత కచేరి


ఓంకార రూపంలో వెలిగించిన దీపాలు


సత్యసాయి సమాధి వద్ద సంగీత కచేరి నిర్వహిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త : భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో దీపావళి సందడి మొదలైంది. ఆదివారం నాడు సాయికుల్వంత్ సభా మందిరంలోని భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధి వద్ద ఆధ్యాత్మిక సంగీత కచేరీలు నిర్వహించారు. దీపావళి పర్వదిన వేడుకలకు సూచీగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యసాయి విద్యార్థులు బాబా దివ్యవైభవాన్ని కీర్తిస్తూ సంగీత కచేరి భక్తి గేయాలాపనలు గావించారు. ఆధ్యాత్మికకేంద్రం పుట్టపర్తి హనుమాన్ ఆలయంలో వేయ్యిన్ని ఎనిమిది దీపాలు ఓంకార రూపంలో వెలిగించి భక్తులు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ద్విచక్ర వాహనం-కారు ఢీ

### - ఒకరి పరిస్థితి విషమం

### - కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు


గాయపడిన వ్యక్తి

గోరంట్ల, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాలసముద్రం బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారిలోని జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషయం. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన వెంకటరాముడు అనే వ్యక్తి పాలసముద్రం క్రాస్‌లో సప్లయర్‌షాపు నడుపుతున్నారు. విధుల నిమిత్తం ద్విచక్ర వాహనంలో తమినాయినిపల్లి గ్రామానికి వెళ్తుండగా అనంతపురం నుంచి బెంగుళూరు వెళ్తున్న కారు ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. కారులో ప్రయాణిస్తున్న వారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


మృతి చెందిన అంజినప్ప సంతోష్

గుడిబండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త : మండల పరిధిలోని సిసి గిరి గ్రామానికి చెందిన అంజినప్ప సంతోష్ (28) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. సంతోష్ తనకు వివాహం కాలేదని, తను కష్టతరమైన కూలీ పని చేయడం కష్టమని భావించి మద్యానికి భానిసై జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని ఉద్దేశంతో ఆరుబటకు వెళ్లి వస్తానని చెల్లెలితో చెప్పి వెళ్లగా అతనికి ఉన్న దిగులుతో ఊరి పొలిమేర్లలో తోటలో ఉన్న చింత చెట్టు కొమ్మకు తన పంచతో ఉరివేసుకుని చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చెల్లెల శృతి ఫిర్యాదు మేరకు గుడిబండ ఎఎస్ఐ చంద్రశేఖర్ మృతదేహాన్ని పంచనామా నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సింగహారిగి ఫోర్ వీలర్‌కార్యవర్గం ఏర్పాటు


నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటున్న దృశ్యం

మడకశిర టౌన్, అక్టోబర్ 23 ప్రభాతవార్త : సత్యసాయి జిల్లా మడకశిర మండలంలో ఆదివారం ఫోర్‌వీలర్ డ్రైవర్ల సమావేశం ఏర్పాటు చేసుకుని నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పుల్లయ్య, అధ్యక్షులుగా బి.సంజీవగౌడ్, వైస్ ప్రెసిడెంట్ రవి, సెక్రెటరీ శ్రీనివాసులు, జాయింట్ సెక్రెటరీ సైఫుల్లా, నరసింహా, కోశాధికారిగా చెట్లుసోము, భాస్కర్ సిఎల్ అనిల్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా సంజీవరాయుడు, వీరప్ప, రేకుల కుంట అనిల్, ఫయాజ్, షబ్బీర్ బాషా, నజీర్ భాషా, జబీవుల్లా, కల్లుమర్రి ప్రభు, ఎం.మహేష్, సత్యానారాయణ, 108 రంగనాథ్, ఆంజినేయులు, ఎన్.నరసింహులు, జి.గోపినాథ్, ఆర్‌కె.మారుతి, జి.చిత్తప్ప, ఎస్ఎస్ఆన్ హనుమంతే గౌడ్, డి.శ్రీనివాసులు, ఉపేంద్ర, వీరిని ఆదివారం కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులు పుల్లయ్య, అధ్యక్షులు సంజీవగౌడ్‌లు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటి ఫోర్ వీలర్ డ్రైవర్లకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడి వారికి న్యాయం జరిగేంత వరకు అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలిపారు.

04ATP23_04ATP23.qxd 23-10-2022 PM 10:32 Page 1



# సామూహిక గృహప్రవేశాలకు ఇళ్ల నిర్మాణాలన్నీ పూర్తి కావాలి

## - డిసెంబర్ 21న జిల్లాకు సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వచ్చే అవకాశం - ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి ముందుకు రావాలి - నియోజకవర్గస్థాయి సమీక్షలో జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ కేశవనాయుడు - రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణాలు దేశానికి ఆదర్శమన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

సొంత ఇంటి కలను సాకారం చేసుకునేలా లబ్దిదారులను చైతన్యం చేసి డిసెంబర్ నాటికి మంజూరైన ప్రతి ఇళ్ల నిర్మాణం జరిగేలా సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా డిసెంబర్ 21న అనంతపురం జిల్లాలో సామూహిక గృహప్రవేశాలకు హాజరయ్యే అవకాశం ఉందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యని ర్వహణ అధికారి (సీఈఓ), నియోజకవర్గ ప్రత్యేకాధికారి కె.భాస్కర్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) జి.కేశవనాయుడు పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక తొగటవీర కళ్యాణమండపంలో ఆదివారం జగనన్న కాలనీల్లో గృహనిర్మాణాలపై ఉరవకొండ నియోజవర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితోపాటు నిర్వహించి మండలాల వారిగా నిర్మాణాల ప్రగతిపై సమీక్షించి అధికారులు, ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి, హౌసి ంగ్ పీడీ కేశవనాయుడు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాకు 68వేల పక్కా ఇళ్లు మంజూరు అయితే 14,884 ఇళ్లు ఒక్క ఉరవకొండ నియోజకవర్గానికే మంజూరు అయ్యాయని అందులో 7,273 ఇళ్లు ఇప్పటికీ కేవలం బేస్‌మట్టం కూడా పూర్తికాక గుంతల స్థాయిలోనే ఉన్నాయన్నారు. బీఎల్ స్థాయిలో 2.680 గృహాలు, ఆర్‌ఎల్ లో 966, ఆర్‌సీలో 2,138, పూర్తిస్థాయిలో 1,193 గృహాలు ఉండగా వారికి బిల్లులు, ఇతరత్రా మౌళిక వసతుల కల్పనకై 77.15కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. సిమెంట్, స్టీల్ ఇతరత్రా మెటీరియల్ సరఫరా, బిల్లు చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు లేవని వర్షాల కారణంగా కేవలం ఒక్క ఇసుక సరఫరా సమస్య ఉందని దాన్ని వారం రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఒక్కో ఇంటికి ఇచ్చే 1.8 లక్షలతోపాటు స్వయం సహాయ సంఘాల్లో సభ్యులుగా ఉన్న లబ్దిదారులకు బ్యాంకు ద్వారా 35వేల రూపాయలు సున్నా వడ్డీ రుణం అందించడం జరుగుతోందన్నారు. ప్రజాప్రతినిధులు, కాంట్రాక్టర్లు ఎవరైనా జగనన్న కాలనీల్లో ఇళ్లు కట్టించి లబ్దిదారులకు అందించేందకు ముందుకు వస్తే వారికే బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.

**రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల నిర్మాణం చారిత్రాత్మకం :** రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడం చారిత్రా త్మకమని పేదవాడి సొంతింటి కలను నెరవేర్చాలన్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. సమీక్షా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలకు అవసరమైన మౌళిక సదుపాయాలన్నింటినీ జగనన్న కాలనీల్లో కల్పించడం జరుగుతోందని ఈ విషయాన్ని లబ్దిదారులకు వివరించి ప్రతి ఒక్కరూ ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు, ప్రజా పతి నిధులు చొరవ చూపాలన్నారు. 10 రోజుల్లో లేఅ వుట్లలో మిగిలిపోయిన ఇళ్ల నిర్మాణాలన్నీ ప్రారంభం కావాలని సూచించారు. నిర్మాణాలన్నీ డిసెంబర్ 21 నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెళ్లాన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ కె.రాజశేఖరరెడ్డి, కూడేరు ఎంపీపీ నారాయణరెడ్డి, ఉరవ కొండ, విడపనకల్లు జెడ్పీటీసీలు ఏ.సి. పార్వతమ్మ, బి.హనుమంతు, మేజర్ పంచాయతీ సర్పంచ్ యం.ల లిత, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, వాల్మీకి, ఎంబీసీ కార్పోరేషన్ల డైరెక్టర్లు రామాంజినేయులు, జోగి వెంకటేష్, పెన్నహోబిళం దేవస్థాన ం మాజీ ఛైర్మెన్ యం.అశోక్ కుమార్, ఎంపీడీఓలు యం.డి.అమృత్‌రాజ్, శ్రీనివాసులు, చంద్రమౌళీ, కమాల్‌బాషా, తహశీల్దార్లు ఎస్.బ్రహ్మయ్య, జి.మధుసూదన్‌రావు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

# జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఇంటికి పంపేందుకు ప్రజలుసన్నద్ధమై ఉన్నారు

## -చంద్రబాబును ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని -మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ఒక్కసారి అవకాశం ఇవ్వండంటూ గద్దెనెక్కిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రజలకు పంగనామాలు పెట్టారని, రాబోయే ఎన్నికల్లో జగ న్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సన్నద్ధమై ఉన్నారంటూ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం బుక్కపట్నం మండల పరిధిలోని రాసింపల్లి, గూనిపల్లి, సిద్ధరాంపురం తదితర గ్రామాలలో పల్లె పర్యటించి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లా డుతూ, రాబోయే 2024 ఎన్నికల్లో జగన్ రెడ్డిని చిత్తుగా ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లేదంటే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఎపి అభివృద్ధి కోసం చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడమొక్కటే మార్గమన్నారు. రాష్ట్రంలో వైకాపా నేతల ఆగడాలను ప్రజలు భరించలేక పోతున్నారని, ఈ ప్రభుత్వంలో ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు వీలు లేకుండా పంచాయతీల సర్పంచ్‌లకు నిధులు లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం జగన్‌దే అన్నారు. అమరావతి రైతుల పాదయాత్రపై దాడులు, ప్రతిపక్ష నేతలపై దాడులు, అక్రమ అరెస్టులు, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కక్షసాధింపు చర్యలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజా స్వామ్య పద్ధతుల్లో పాలన సాగించే దమ్ము ధైర్యం జగన్ రెడ్డి ప్రభుత్వానికి లేవన్నారు. అనంతరం రాసింపల్లిలో అనారోగ్యానికి గురైన శంకర్‌నారాయణను పరామ ర్శించారు. గూనిపల్లిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసులును పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. సిద్ధరాం పురం గ్రామంలో కొండమీద రాయుడు మనవడు పవన్‌కు మార్ కేశఖండన కార్యక్ర మానికి విచ్చేసి చిన్నారిని ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధ పడుతున్న రామల క్ష్మమ్మ, రామక్క, నారాయణ మ్మలను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల తో అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిం చారు. ఇంకా మెరుగైన వైద్యం తీసుకొని ఆరోగ్య వంతులుగా తయారు కావాలని కోరుకుం టూ వారికి కొంత మేర ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీమం త్రితో పాటు టిడిపి కన్వీనర్ మల్లిరెడ్డి, టిడిపి నాయకులు సామకోటి ఆదినారా యణ, జయరాం, కిష్టప్ప, సూ రి, అశోక్, మురళీ, మాలమనోహర్, కె.చంద్రమాణిక్యం, కొండమీద రాయుడు, ఉల్లెక్కన్న, శంకర్, సుధీర్, నాగరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామలక్ష్మమ్మను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

# ఇంటింటికి సంక్షేమ ఫలాలు

## - దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని ఎనుములపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటిం టికి వెళ్ళి ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి వివరించి కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సచివాలయాల ద్వారా ప్రజల ముంగిటకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ప్రజల ముందకే అధికారులు వచ్చి పరిపాలన అంది స్తున్న అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తమ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేయించిన వైఎస్.జనార్ధన్‌రెడ్డి



బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేయిస్తున్న జనార్ధన్ రెడ్డి

మడకశిర అక్టోబర్ 23 ప్రభాతవార్త; గత మూడు నెలలుగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా వాగులు వంకలు చెరువులు నిండి వైబి.హళ్ళి కల్వర్టు మీదుగా నీరు ఏరులై పారుతుండడంతో వైబి.హళ్ళి నుండి మడకశిరకు రాకపోకలు నిలిచిపోవడంతో నిత్యావసరసరుకులు వైద్య సదుపాయాలు లేక దాదాపుగా 3నెలల నుండి తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని వైబి.హళ్ళి గ్రామస్తులు ఎన్ని సార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఏ మాత్రం స్పందించకపోవడంతో ఎట్టకేలకు వైబి.హళ్ళి గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించిన వైబి.హళ్ళి వైఎస్ జనార్ధన్‌రెడ్డి స్పందించి సొంత నిధులను వెచ్చించి ఆదివారం బ్రిడ్జి మరమ్మత్తు పనులను చేయించారు. అధిక వర్షాలు పడడంతో చెరువు మరువపారి రోడ్లన్నీ జలమయం అవడంతో వైబి.హళ్ళికి ఉన్న అన్నీ దారులు మూసుకుపోయి రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామస్తుల ఆవేదనను అర్థం చేసుకొన్న వైబి.హళ్ళి వైఎస్ జనార్ధన్‌రెడ్డి బ్రిడ్జిని మరమ్మత్తు చేయించి ప్రజలు తిరగడానికి తన వంతు క ృషిచేశారు. ఈ కార్యక్రమంలో బాబు, దత్తా, హనుమంతు, శ్రీనివాసులు ఉన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

జిల్లా ప్రజలకు, జిల్లా పోలీసు సిబ్బందికి ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి.. చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాను సరైన జాగ్రత్తతో కాల్చాలని, పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# పాలిథిన్ కవర్లు స్వాధీనం

## - నిషేధిత ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తున్న దుకాణాలకు 20వేలు జరిమానా





దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకుంటున్న కమిషనర్

అనంతపురం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

నగరంలోని ముఖకూడలి అయిన రాజు రోడులో గల హోల్‌సేల్ దుకాణంలో భారీగా నిషేదిత ప్లాస్టిక్ నిల్వ ఉందన్న విషయం తెలుసుకున్న నగర పాలక కమిషనర్ నేరుగా షాపుకు వెళ్లి ప్లాస్టిక్‌కవర్లమొత్తాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. పర్యవరణానికి హాని క లిగించే ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు, ఆరోగ్యానికి హాని కలిగించే వ్యాధులు భారిన పడడటంతోపాటు పర్యవరణ కాలుష్యాన్ని మర్చుతుందన్నారు.

# ఏ మంచి చేసినా అడ్డుకోవడమే ప్రతి పక్షాల పని

## - ప్రాంతాయ విబేధాలు వద్దనే వికేంద్రీకరణ నిర్ణయం - రైతుల పేరుతో ప్రతిపక్ష నేతల రాజకీయం - గుర్తింపు కార్డులు చూపమంటే యాత్రను వాయిదా వేయడమేంటి - రాష్ట్ర సమగ్రాభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యం - ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



సచివాలయ సిబ్బందితో కాపు రామచంద్రారెడ్డి



పథకాలను గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు, అక్టోబర్ 23 ప్రభాతవార్త

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా ప్రతి పక్షాలు సైంధవుల్లా అడ్డుపడు తున్నాయని ఎమ్మె ల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. కానీ అంతిమ విజయం తమనే వర్తిస్తుందని చెప్పారు. ఆదివారం కణేకల్లు-1 సచివాల యంలో టౌన్ కన్వీనర్ కేశవ రెడ్డి ఆధ్వర్యంలో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహి ంచారు. ప్రభుత్వం మూడేళ్లుగా అందిస్తున్న సంక్షేమ పథకాలతో కలిగిన లబ్ధిని వివరిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాపు రామచంద్రారెడ్డి మాట్లా డుతూ.. ముందుగా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ చేసుకుం టారని, ఈ రాష్ట్రంలో మంచి చేస్తున్న సీఎం జగన్‌కు ప్రజలు అండగా ఉన్నారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో తాము ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తు న్నారన్నారు. ఈ కార్యక్రమం లో అధికారులు ఎంపిడిఓ పిడి శ్రీనివాసులు, మేజర్ పంచాయితీ కార్యదర్శి, ఎంఎల్ఎస్. ప్రసాద్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ గోవిందరెడ్డి, గ్రామ సచివాలయం అధికారులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో టౌన్ కన్వీనర్ కేశవారెడ్డి, సర్పంచు నిర్మల సోమన్న, జడ్పిటిసి డి.పద్మావతి, మాజీ ఎంపిపి ఆలేరు రాజగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ ఎంద్రకాయల వన్నూరప్ప, మారంపల్లి మారన్న, సర్పంచు ఫణింద్రగౌడ్, ఉడేగోళం వేమన్న, కోఆప్షన్ మెంబర్ చేపల శర్మాస్, అనిల్‌కుమార్, రామి రెడ్డి, వీరేష్, మారంపల్లి నాగరాజు, మండలం లో ఉన్న ఎంపిటిసిలు సర్పం చులు వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో విధ్వంసకర పాలన

## - వైసీపీ పరిపాలనలో ఆకాశన్నంటిన నిత్యావసర సరుకుల ధరలు - చెత్తపన్ను దగ్గర నుంచి విద్యుత్, ఆర్టిసి, ఇంటి పన్నుల పెంపు - వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా కల్తీ మద్యం అమ్మకాలు - శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బికె.పార్థసారధి



కరపత్రాలు అందిస్తున్న బికె, సవిత



వెంకటరెడ్డిపల్లిలో కాగడాల ప్రదర్శన చేస్తున్న దృశ్యం

పెనుకొండ, అక్టోబర్ 23 ప్రభాతవార్త

.రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో విధ్వంసకర పరిపాలన కొనసాగుతోందని, ప్రతిపక్ష పార్టీల నాయకులే లక్ష్యంగా దాడులు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలు, పోలీసు కేసులతో అణిచివేయాలనుకోవడం దుర్మా ర్గమైన చర్య అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ఆదివారం నగర పంచాయితీ పరిధిలోని ఇస్లాంపురం తిమ్మాపురం వెంకటరెడ్డిపల్లిలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి బికె మాట్లాడుతూ.. రాష్ట్రంలో తేదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన భవనాలు కట్టడాలను కూలర్చడమే వైసీపీ ప్రభుత్వ పాలనని ఎద్దేవా చేశారు. నిత్యవసర వస్తువులను విపరీతంగా పెంచి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ నియోజ కవర్గ అభివృద్ధి విస్మరించి తమ్ముళ్ల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందు తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి సవిత, మునిమడుగు వెంకటరాముడు, కేశవయ్య, రామపురం సర్పంచు శ్రీనివాసులు, మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ రవిశంకర్, అధికార ప్రతినిధి రఘువీరాచౌదరి, కురువ కృష్ణమూర్తి, కౌన్సిలర్లు గీత హనుమంతు, గిరి, హుజూరుల్లాఖాన్, జావిద్‌రమేష్, వెంకటగిరి పాళెం శ్రీనివాసులు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేశారు

## - జగన్‌రెడ్డి పుణ్యమా అని రాష్ట్రాన్ని మరో బీహార్, శ్రీలంకలా చేశాడు - విద్య, వైద్యం ఉపాధి ఎక్కడ ఉంది- జెడ్జి శంకు రామకృష్ణ



ప్రసంగిస్తున్న జడ్జి రామకృష్ణ



ఊరేగింపుగా వస్తున్న దృశ్యం

రొద్దం, అక్టోబర్ 23 (ప్రభాతవార్త) ఆదివారం చిత్తూరు జడ్జి రామకృష్ణ రొద్దంలో జరుగు ప్రజా ప్రస్తానం, న్యాయ స్థానం చైతన్య యాత్రకు చిత్తూరు జిల్లా రామకృష్ణ ఆదివారం ఉదయం 10 గంటలకు రొద్దం మండల కేంద్రానికి విచ్చేసారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఘనంగా స్వాగతం పలికారు. తొలుత మహర్షి వాల్మీకి విగ్రహం వద్దకు చేరుకుని విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. అక్కడ నుంచి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుర్పించి రొద్దం నరసింహులు అధ్యక్షతన శ్రీ సాయి విద్యామందిరం స్కూల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జడ్జి రామకృష్ణ హాజరైయ్యారు. జడ్జి రామకృష్ణ తోపాటు సుబ్బరత్నమ్మ, మాదవనాయుడు లు పాల్గొని మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దాడులు, దౌర్జన్యాలు, కేసులతోనే సరిపోయిందన్నారు. విద్య, వైద్య, వైద్య, విద్య, ఉపాధికి తావులేకుండా పోయిందన్నారు. అనాడు నందమూరి తారకరామారావు బిసిలను దృష్టిలో ఉంచుకుని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి చెందడానికి రిజర్వేషన్లు తీసుకోచ్చారన్నారు. ఈరోజు ఎస్సీ, ఎస్టీ,బిసి మైనార్టీ కార్పొరేషన్లు చేసి ఆర్థిక మూలాలు కూడా లేకుండా చేశారని మండి పడ్డా రు. యువతకు ఉపాధి, ఉద్యోగాలు లేకుండా రాష్ట్ర ప్రజలకు భవిష్యత్ లేకుం డా ఏకంగా రాష్ట్రాన్ని సంకనాకేయిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగన్ రెడ్డి చేసిన అప్పుకు తల్లి కడుపులో ఉండే బిడ్డకు 80 వేలు రూపాయలు బకాయిలు చెల్లించాల్సి దుస్థితి పెట్టారన్నారు. అక్రమ సంపద అంతా తన ఖాతాల్లోకి పోతోందన్నారు. రాజు భాగుంటే రాజ్యం బావుంటుందన్నారు. వైఎస్ఆర్ ఆవిర్భవం నుంచే పని చేసిన చౌళూరు రామకృష్ణారెడ్డి ఈ మధ్యనే హత్యకు గురి అయ్యారని, ఆ హత్యను ఏవరూ చేయించారో ? పుర ప్రజలకు తెలుసునన్నారు. అన్నా క్యాంటీన్ల రూపంలో పేద వారికి రూ. 5 లకే భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తే వాటిని పోలీసు వారును పెట్టి పేదవాళ్లకు భోజనం లేకుండా చేస్తున్నారన్నారు. ఈ మధ్యనే జనసేన పార్టీ కార్యక్రమానికి ఏర్పాటు చేసుకుంటే వాటికి అనుమతి ఇవ్వకుండా 307, అట్రాసిటి కేసులు బనాయించారన్నారు బహిరంగ సభలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమ తులు ఇవ్వలేదన్నారు. పేద వారు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. అధికారం శాశ్వతం కాదనీ.. రాబోవు రోజుల్లో ప్రజలు జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని హితవు పలికారు. జడ్జి రామకృష్ణకు పలువురు శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, అశ్వర్థనారాయణ, ఎంఆం ర్పిఎస్ నాగరాజు, కిరణ్, వేణుగోపాల్, వెంకటకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, యూ, నరసింహులు, చిన్న, రమణ లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డెత్ సర్టిఫికెట్, వంశవృక్షం సృష్టించి విలువైన ఆస్తికి ఎసరు పెట్టిన వారి గుట్టురట్టు

## - ధర్మవరానికి చెందిన మహిళా న్యాయవాది, ఆమె కొడుకు సహా ఆరుగురి అరెస్టు - ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్, డెట్‌సర్టిఫికెట్, లీగల్ హైర్ జిరాక్స్ సర్టిఫికెట్లు స్వాధీనం



వివరాలను తెలియజేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం, అక్టోబర్ 23 ప్రభాతవార్త

బతికున్న వారినే చనిపోయారని డెత్ సర్టిఫికెట్ సృష్టించి నకిలీ వారసుదారుల పేరును రూ.75 లక్షల విలువ చేసే స్థలం, ఇల్లును కాజేసిన వారి గుట్టును అనంతపురం టూటౌన్‌పోలీసులు రట్టు చేశారు. ధర్మవరం పట్టణంలో న్యావాదిగా ఉన్న ఓ మహిళ, ఆమె కొడుకు ఇందులో ప్రధాన సూత్రదారులు, ఈ ఇద్దరితో పాటు మరో నలుగు కలిపి మొత్తం ఆరుగుర్ని ఆదివారం అరెస్టు చేశారు. వీరి నుంచి ల్యాప్‌టాప్, తదితర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆదివారం మీడియాకు వివరాలు వెల్లడించారు. అనంతపురంకు చెందిన శ్రీరాములు నాయక్ ప్రస్తుతం కుటుంబం సహా అనంతపురం వదిలి తన కుటుంబంతోపాటు హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఇతనికి స్థానిక ఆదర్శనగర్ క ఆలనీలో 333, 339 సర్వే నెంబర్‌లలో రూ.75లక్షల విలువ చేసే 5.14 సెంట్ల స్థలంలో ఒక ఇల్లు ఉంది. ధర్మవరం టౌన్‌కు చెందిన లాయర్ కట్టా శ్రీదేవి, ఆమె కుమారుడు కట్టా నాగశ్రీ గణేష్ ఇరువురు శ్రీరాములు నాయక్‌కు చెందిన ఇంటిపై కన్ను పడింది. ఎలాగైనా ఆ ఇల్లును కాజేయాలనే కుట్రపన్నారు. తన ల్యాప్‌టాప్‌లో శ్రీరాములు నాయక్ అతని భార్య ఇద్దరు చనిపోయినట్లు నకిలీ డెత్‌సర్టిఫికెట్ సృష్టించారు. కట్టా శ్రీదేవికి నమ్మకస్తులు అయిన అనిల్‌కుమార్, తన ఇంటిలో నపిచేసే ముత్యాలమ్మ, బండిమాల లోకేశ్వర, సాంబశివ, డాక్యుమెంట్ రైటర్ శ్రీనివాసప్రసాద్, గుర్రం గణేష్‌లను చేరదీశారు. వీరిలో అనిల్‌కుమార్‌ని శ్రీరాములు నాయక్ కొడుకుగా ఆధార్‌కార్డు మార్పులు చేర్పులు చేసి, నకిలీ వంశ వృక్షము తయారు చేసి వాటి సహాయముతో గత నెల 23న ధర్మవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అనిల్‌కుమార్ ద్వారా ఇంటిలో పనిచేయు నమ్మకస్తురాలైన ముత్యాలమ్మ పేరుపై జనరల్ పవర్ ఆఫ్ అటార్ని చేయించారు. ఇలా నెల రోజులు దాటిందోలేదో శ్రీరాములు నాయక్ ఆ ఆస్థిని అమ్మేయాలని నిశ్చయించుకుని రియల్ ఎస్టేట్ బ్రోకర్లను సంప్రదించాడు. వారు ఆ ఆస్థి డాక్యుమెంట్లు పరిశీలించి అప్పటికే ముత్యాలమ్మ పేరున జనరల్ పవర్ ఆఫ్ అటార్ని ఉన్నట్లు తేల్చుకుని అవాక్కయ్యారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి నిర్వహించిన స్పందనలో శ్రీరాములు నాయక్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తీగలాగితే డొంక కదిలిన చందంగా తల్లి కొడుకుల పన్నాగం బయటపడింది. దీనిపై అనంతపురం టూటౌన్ పోలీసులు స్టేషన్‌లో క్రైం నెంబర్ 242/2022 యు/సెక్షన్ 420, 467, 468, 471, 120(బి) ఐపిసి కేసు నమోదు చేశారు.

**అరెస్టు ఇలా..**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసుల పర్యవేక్షణలో టూ టౌన్ సిఐ శివరాముడు, ఎస్సై శ్రీనివాస్, జయరాంనాయక్, హెడ్ కానిస్టేబుల్ రమాదేవి, కానిస్టేబుళ్లు సౌందర్య, వేణు, చంద్రమౌలి, రఘునాయక్‌లు బృందంగా ఏర్పడి శనివారం రాత్రి 11 గంటల సమయంలో ధర్మవరం టౌన్‌లోని గాంధీ సర్కిల్ వద్ద ఈ ఆరుగుర్ని అరెస్టు చేశారు.